విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

# గడపగడపకు మన ప్రభుత్వంలో మంత్రి

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం తుది దశకు చేరుకుందని, ఈ కార్యక్రమంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం సర్వేపల్లి నియోజక వర్గం తోటపల్లి గూడూరు మండలం ఈదూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వంలో భాగం గా పర్యటించిన మంత్రికి గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. గ్రామం లో గడపగడపకు వెళ్లిన మంత్రి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఆయా కుటుంబాలు పొందిన లబ్ధిని తెలుసుకుని, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. ప్రతి గడపలోనూ మంత్రికి ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ గ్రామాల్లో ప్రజలు కోరుకున్న అభివృద్ధి పనులు చేపట్టడం, సంపూర్ణంగా సంక్షేమ పథకాలు అందించడమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. తోటపల్లి గూడూరు మండలంలో మరో సచివాలయం మినహా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తి కావచ్చిందని, ఈ కార్యక్రమంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తను ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేసి, సంక్షేమ పథకాల ద్వారా మీకు లబ్ధి జరిగి ఉంటే నాకు తోడుగా ఉండండి అని, ఆశీస్సులు అందించండి అని ధైర్యంగా అడుగుతున్నారని, గతంలో ఎప్పుడైనా ఇలా ఎవరైనా అడిగారా అని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసి, ఇంకా ఏమైనా ప్రజలు కోరుకున్న అభివృద్ధి పనులను గుర్తించి చేపడుతున్నామన్నారు. గడపగడప కార్యక్రమంలో ప్రజలు కోరుకున్న అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించడం, ఆ పనులను పర్యవేక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న అనేక సమస్యలకు పరిష్కార మార్గం చెబుతున్నా మని, దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న చుక్కల భూముల సమస్యను పరిష్కరించిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. ఇలా అన్ని రకాలుగా ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మంత్రి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపిలో నాలుగు కుటుంబాలు చేరిక

**విశాలాంధ్ర- నెల్లూరు:** కందుకూరు మండలం పెదమోపాడు గ్రామానికి చెందిన 4 కుటుంబాల వారు శనివారం వైసీపీని వీడి టిడిపిలో చేరారు. కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో వారు టీడీపీలో చేరారు. నాగేశ్వర రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రస్తుత వైసిపి పాలన దారుణం గా ఉందని, గ్రామాల్లో అభివృద్ధి అన్నమాటే లేదని, తిరిగి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందనే ఉద్దేశంతో టీడీపీలో చేరుతున్నట్లు పెదమోపాడు గ్రామానికి చెందిన బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బెల్లంకొండ సురేష్, తన్నీరు మహేంద్ర, యనమల మాలకొండయ్య తెలిపారు.అందరూ కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని నాగేశ్వరరావు వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు తోకల వెంకటేశ్వర్లు, మండల తెలుగు యువత అధ్యక్షులు రావుల రవి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు బెల్లంకొండ సింగయ్య పాల్గొన్నారు.

## 15వ తేదీ ఆత్మకూరు సంఘీభావ యాత్ర: టిడిపి

**విశాలాంధ్ర- నెల్లూరు:** టిడిపి ఈనెల 15వ తేదీ సోమవారం నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100 రోజుల మైలురాయి చేరుకుంటున్న సందర్భంగా జాతీయ టిడిపి పిలుపు మేరకు టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళీకన్నబాబు ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలం - దేపూరు గ్రామం నుండి సంఘీభావ పాదయాత్ర మొదలై అశ్వినిపురం, నువ్వూరుపాడు గ్రామాల మీదుగా ఆత్మకూరు పట్టణంలోని బస్ స్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వరకు సంఘీభావ యాత్ర నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు యువగళం సంఘీభావ పాదయాత్ర మొదలవుతుంది. టిడిపి కుటుంబ సభ్యులు అందరు మధ్యాహ్నం 2:30 గంటలకు దేపూరు గ్రామం వద్దకు చేరుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ పాదయాత్రలో ఆత్మకూరు నియోజకవర్గంలోని రాష్ట్ర కమిటీ, పార్లమెంట్ కమిటీ సభ్యులు, అన్ని మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సంఘీభావ పాదయాత్రని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు.

# వైఎస్ఆర్ బీమా సాయం అందజేత

**విశాలాంధ్ర- నెల్లూరు:** అల్లూరు మండలం, తూర్పు గోగులపల్లి గ్రామానికి చెందిన కోడూరు రవి మరణించగా వైఎస్సార్ భీమా లో భాగంగా మట్టి ఖర్చుల తక్షణ సహాయార్థం 10 వేల రూపాయలను నామినీ అయిన అతని భార్య కోడూరు లావణ్య కు పంచాయితీ కార్యదర్శి వెల్ఫేర్ అసిస్టెంట్ అందించారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

- విలేకరులపై కక్ష సాధింపులు ఉండవు
- గృహ నిర్మాణానికి అక్రిడిటేషన్ కార్డుల మంజూరుకు కృషి
- ఏపీయూడబ్ల్యూజే సమావేశంలో మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి

**విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు:** నెల్లూరులోని ఎన్జీవోహోంలో శనివారం జరిగిన ఏపీయూడబ్ల్యూజే జిల్లా మహాసభలలో వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకాని మాట్లా డుతూ విలేకరుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమా నికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో జర్నలిస్టు ల సమస్యల గురించి గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు తిరిగి ఒకసారి ఆ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతానని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మంత్రి గోవర్ధన్ రెడ్డి విలేకరుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం విలేకరుల సంక్షేమానికి వారి సమస్యల పరిష్కారానికి ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు మండలాల్లో పనిచేస్తున్న విలేకరులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలి పారు. వార్తలు రాసేటప్పుడు విలేకరుల సైతం నిబద్ధతతో రాయాలని లేని పోనివి రాసి గొడవలకు కారణాలు కావద్దన్నారు. జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఈ మహాసభ జరిగింది సమావేశానికి ముఖ్య అతిథిగా ఏపీయూ డబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందుజనార్ధన్ రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు శివ రాష్ట్ర శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్, నెల్లూ రు జిల్లా సమాచార శాఖడిప్యూటీ డైరెక్టర్ సదారావు తదితరులు పాల్గొ న్నారు. రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వాలు విలేకరుల సంక్షేమాన్ని వారి సమస్యలను పెద్దగా పట్టించుకోవడంలేదని తెలిపారు విలేకరులకు ఇచ్చే అక్రిడిటేషన్ కార్డులు మంజూరులో సైతం అనేక మెలికలు పెట్టి ఇబ్బందులు గురి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత జర్నలిస్టులకు వసతులతో కూడిన గృహ నిర్మాణాన్ని అందిస్తామని హామీ ఇచ్చారని హామీ ఇచ్చి మూడేళ్లు పైబడిన ఇంతవరకు జర్నలిస్టు గృహనిర్మాణానికి ఎలాంటి పురోగతి లేదని మంత్రి దృష్టికి తెచ్చారు. జర్నలిస్టులపై రాష్ట్రంలో అనేక జిల్లాల్లో దాడులు జరుగుతున్నాయని పలుచోట్ల పోలీసుల అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఇలాంటి చర్యలపై ప్రభుత్వం జర్నలిస్టులకు అండగ ఉండాలన్నారు. విధి నిర్వహణలో జర్నలిస్టులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్దన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యంగా అక్రిడిటేషన్ల విషయంపై ఏపీడబ్ల్యుజే రాజీలేని పోరాటం చేస్తుందని, జర్నలిస్టుల సంక్షేమాన్ని కోసం కృషి చేసే అతిపెద్ద జర్నలిస్ట్ యూనియన్ ఏపీయూడబ్ల్యూజే అని అన్నారు, జిల్లాలో జర్నలిస్టుల అప్లికేషన్‌కు సంబంధించి గడువుని మరికొంత పొడిగించాలని ఆయన డిడిని కోరారు. ఈ సమావేశంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్, విశాలాంధ్ర బ్యూరో దయాశంకర్, ఆత్మకూరుకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ వెంకట సుబ్బయ్య తదితరులు ప్రసంగించారు. అనంతరం జిల్లాకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు మంత్రి సత్కరించారు. వివిధ అంశాల మీద సుదీర్ఘ చర్చల అనంతరం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందిఏపీయూడబ్ల్యూజే నెల్లూరు జిల్లా కమిటీని రాష్ట్ర నాయకులు సుబ్బారావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా మస్తాన్ రెడ్డి, గౌరవ సలహాదారుగా ఉపాధ్యక్షులు గా విశాలాంధ్ర బ్యూరో దయాశంకర్, వెంకటసుబ్బయ్య, రామారావు నాగరాజు ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఐ మల్లికార్జున్, సహాయ కార్యదర్శిగా ఖాన్ , కోశాధికారిగా జి హనూక్ లతోపాటు పలువురిని కార్యవ ర్గ సభ్యులుగా ఎన్నిక కాగా , అందులో విశాలాంధ్ర నుంచి నాగిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి( ఏఎస్పేట )ఎం సాయికుమార్ (కావలి), గోపీచంద్ (రాపూరు) ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఎలక్ట్రానిక్ మీడియా సంఘానికి అధ్యక్షులుగా సివిఆర్ రమేష్, కార్యదర్శిగా ఖజాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:**కర్ణాటకలో కాంగ్రెస్ ఘన విజయం సాధించడంతో జిల్లా నాయకులు కార్యకర్తలు ఇందిరా భవన్లో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవకుమార్ రెడ్డి నాయకత్వంలో కర్ణాటకలో పలు నియోజకవర్గాలలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రచారం చేసి ఘన విజయానికి తోడ్పడ్డారని ఈ విజయం కేంద్రంలోని బిజెపి పతనానికి నాంది అని ఆయన అన్నారు. దేశంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని రాహుల్ గాంధీ పై ఎన్ని అక్రమ కేసులు బనాయించిన ప్రజలు మాత్రం కాంగ్రెస్ పార్టీ వెంటే ఉన్నారు అనే దానికి ఇది ఒక నిదర్శనం అని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, పలువురు పాల్గొని సంబరాలు చేసుకున్నారు.

# అట్టహాసంగా సినీ నిర్మాత జి హరికుమార్ జన్మదిన వేడుకలు

**విశాలాంధ్ర- నెల్లూరు:** నెల్లూరు నగరంలోని స్థానిక విజయ మహల్ సెంటర్‌లో సినీ నిర్మాత హరి పిక్చర్స్ అధినేత జి హరికుమార్ జన్మదిన సందర్భంగా మెగా అభిమానులు కొట్టే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొట్టే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సినీ ప్రియులందరికీ ఎంతో చేదోడుగా ఉండే , సినీ ప్రియులందరి ఆదరాభిమానాలు పొందే హరికుమార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రమేష్ ,వేణు, జీవన్, జగన్, గయాస్ ,చరణ్ ,సురేష్, శేఖర్, వెంకట్రావు, మెగా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హిందూ ముస్లింల ఐక్యతను దెబ్బతీసే కేరళ స్టోరీస్ సినిమాను నిషేధించాలి

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** వివిధ పార్టీల ముస్లిం మైనార్టీ నాయకులు రైన్ స్క్వేర్, ఎం జి బి వద్ద నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జియా, ఎస్ డి పి ఐ రాష్ట్ర నాయకులు గని మాట్లాడుతూ తమిళనాడు, తెలంగాణ వెస్ట్ బెంగాల్ రాష్ట్రాలలో కేరళ స్టోరీ మూవీ ను ప్రభుత్వాలు నిషేధించాయి.ఈ సినిమా ఒక అబద్ధపు సినిమాసోదర భావంతో ఉన్న హిందూ ముస్లిమ్ లో ద్వేషం పెంచే విధంగా ఈ సినిమా ఉందని, మన రాష్ట్ర ప్రభుత్వం ఈ సినిమాను నిషేధించకుండా ఎలా అనుమతించిందో అర్థం కావడం లేదన్నారు. ప్రజల మనోభావాలు ఒక మతాన్ని టార్గెట్ చేస్తూ బిజెపి చేస్తున్న కుట్రలో భాగమే ఈ కేరళ స్టోరీస్ మూవీ బిజెపి ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని ప్రజల మధ్య ఒకరికి ఒకరు మానవ సంబంధాలను తెంపేయాలని తామే అధికారంలో ఉండాలని బిజెపి వినకుండా ఇలాంటి సినిమాలు తీస్తున్నారన్నారు. ప్రజలు అంతా చూస్తున్నారని, బిజెపి చేస్తున్న ఇలాంటి విధానాలకు కర్ణాటక ఫలితాలు తగిన బుద్ధి చెప్పాయని, అదే విధంగా 2024 ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. దయచేసి రెయిన్ స్క్వేర్ మాల్, ఎంజీబి మాల్ , ఎస్ 2 సినిమా ఇతర సినిమా హాళ్ళలో ఈ సినిమా వేయకుండా మతసామస్యాన్ని కాపాడాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెఎసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మౌలానా అబ్దుల్ అజీజ్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ షబ్బీర్, షానవాజ్, మున్నా, ఉమర్, మౌలానా ఖయుం, ఫైజుల్, అబిద్, మునవర్, మస్తాన్ వలి, షాకీర్, ముజాహిద్ పాల్గొన్నారు.

# పర్యావరణంపై అటవీశాఖ అవగాహన

**విశాలాంధ్ర-రాపూరు:** పర్యావరణ హిత జీవన శైలిపై అటవీశాఖ అవగాహన కార్యక్రమం రాపూరు లో శనివారం నిర్వహించింది. కేంద్ర ప్రభుత్వం కార్యక్రమం అయి న మిషన్ లైఫ్ కార్యక్ర మంలో భాగంగా పర్యావరణ హిత జీవన శైలిపై శనివారం రాపూరు లోని పెట్రో ల్ బంకు వద్ద అవగాహన కల్పించినట్లు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నయుబ్ రసూల్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జూన్ 5వ తేదీన నుండి నిర్వహించనున్న ప్రపంచ పర్యా వరణ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని నిర్వహించనున్న కార్యక్రమాలలో భాగంగా జిల్లా అటవీ శాఖ అధికారి ఆవుల. చంద్రశేఖర్, రాపూరు అటవీ క్షేత్ర అధికార రవీంద్రబాబు ఆదే శాల మేరకు పెట్రోల్ బంక్ వద్ద వాహనదారులకు ఇంధన పొ దుపు గురించి అవగాహన కార్యక్రమం తో పాటు ప్లాస్టిక్ వ్యర్థాల కార్యక్రమం పై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసు రంజిత్ కుమార్, సాల్మన్ రాజు, పెంచలయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# నేడు హనుమజ్జయంతి ముస్తాబైన ఆలయాలు

**విశాలాంధ్ర-అనుమసముద్రంపేట:** ఏఎస్‌పేట మండలంలోని పలు గ్రామాలలో నిర్మించి ఉన్న ఆలయాల్లో హనుమ జయంతి వేడుకలు నిర్వాహకుల ఆధ్వర్యంలో ఘనంగా జరగనున్నాయి. మండలంలోని కొండమీద కొండూరు చిరమన, అనుమసముద్రం అబ్బీ పురం, సి బి వరం తదితర గ్రామాల్లో వెలసి ఉన్న ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజ అన్న ప్రసాద వితరణ తదితర ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు.

# సంఘీభావ పాదయాత్రను విజయవంతం చేయాలి

**విశాలాంధ్ర-లింగసముద్రం :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ఈనెల 15 సోమవారం నాటికి 100 రోజులు దాటుతున్న సందర్భంగా టిడిపి కందుకూరు నియోజకవర్గం ఈనెల 15 సోమవారం కందుకూరు మండలం మోపాడు గ్రామం నుండి సాయంత్రం మూడు గంటల 30 నిమిషాల నుండి సంఘీభావ పాదయాత్ర ప్రారంభించిన ఉన్నారని ఆ పాదయాత్ర అదే రోజు సాయంత్రం ఇస్తా కందుకూరు ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకుంటుందని ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టిడిపి మండల అధ్యక్షులు వేముల గోపాలరావు పిలుపు ఇచ్చారు.

# నిరాశ్రయులకు అన్నదానం

**విశాలాంధ్ర- నెల్లూరు:** నెల్లూరు నగరంలో ఉన్న నిరాశ్రయుల వసతి గృహాల్లో ఉంటున్న నిరాశ్రయులకు నెల్లూరు నగరానికి చెందిన ప్రశాంత్ సోషల్ సర్వీస్ వ్యవస్థాపకులు పి. రమాదేవి (న్యాయవాది ) సౌజన్యంతో పుత్తూరు ప్రశాంత్ 17 వ వర్ధంతి సందర్భంగా శనివారం మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా డాక్టర్ ఎస్ కన్నన్ నానారాయణ దంత వైద్య శాల, డాక్టర్ శాఖవరపు వేణు గోపాల్ (జిల్లా పిఎంపి అధ్యక్షులు) ప్రముఖ న్యాయవాది రమాదేవి, పూర్ణిమ, రాజకుమార్, బన్నీ, , ఆశ్రమ నిర్వాహకులు సుందరం, దాసరి, నిరాశ్రయులు మొదలగు వారు ప్రశాంత్ కి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

# మాలకొండ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంకు పోటెత్తిన భక్తులు

- లక్ష్మినరసింహ స్వామి ఆదాయంరూ.14,95,727

**విశాలాంధ్ర- వలేటివారిపాలెం:** మండలంలోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంను దర్శించుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకొన్నారు. దేవస్థానం అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. శనివారం భక్తుల ద్వారా వివిధ రూపాలలో దేవస్థానంకు 14,95,727 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి కె.బి శ్రీనివాసరావు తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ 8,350 రూపాయలు, కుంకుమార్చన ద్వారా 28,520 రూ.తలనీలాలద్వారా రూ.80,000, వాహన పూజలద్వారా రూ.4,960, ప్రత్యేక దర్శనం ద్వారా రూ.4,73,700 స్థల పురాణం ద్వారా రూ.800, రూము అద్దెలు ద్వారా రూ.36,090, కవర్లు ద్వారా 9,600 రూపాయలు, లడ్డూ ప్రసాదం ద్వారా రూ.2,00,425లు, అన్న ప్రసాదాల ద్వారా 6,08,282 రూపాయలు, వివాహముల ద్వారా 11,000 రూపాయలు, ఇతర విరాళాలు 34,000 మొత్తం 14,95,727 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి కె. బి శ్రీనివాసరావు తెలిపారు.

## కిరణ్ రెడ్డిను సన్మానించిన ఏపీయుడబ్ల్యూజే

**విశాలాంధ్ర-మనుబోలు:** మనుబోలు మండ లం అక్కంపేట మాజీ సర్పంచ్ యువనేత నారపరెడ్డి కిరణ్ రెడ్డిను ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సత్కరిం చారు. శనివారం నెల్లూరులోని ఎన్జీవోహోం లో ఏపీయూడబ్ల్యూజే సమావేశంలో పాల్గొన్న 350 మంది జర్నలిస్టులకు కిరణ్ రెడ్డి సొంత నిధులు వెచ్చించి బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే తరఫున ఆయనకు ధన్యవా దాలు తెలు పుతూ చిరుసత్కారం చేశారు. జర్నలిస్టులకు తమ వంతు సహాయంగా అండగా నిలవ డానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని కిరణ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే వెంకటేశ్వర్లు, జయ ప్రకాష్, శివ చందు ,నయీమ్ ఖాన్ పా ల్గొన్నారు.

## రాపూరు మండల అభివృద్ధికి పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

### ఏడబ్ల్యూఏ చైర్మన్ నూరేనబి

**విశాలాంధ్ర-రాపూరు:**రాపూరు మండలం అభివృద్ధి కావా లంటే పరిశ్రమలు, బీఈడీ,టిటిసి, ఇం జనీరింగ్ కళాశాలలు ప్రభుత్వ పరం ఏర్పాటు చేయాలని, రా పూరు మండల అర్ష్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రసిడెంట్ పఠాన్ నూరేనబి తెలిపారు. ఈ సందర్భంగా పఠాన్ మాట్లాడుతూ సీఎం మండలం లోని రాపూరు మేజర్ పంచాయతీ పరిధిలోని రాపూర్ టౌన్ కు 5 కిలో మీటర్ల దూరంలోని 32 సంవత్సరాల క్రితం బడుగు బలహీన వర్గాలు ఎస్సి, ఎస్టీ, బిసి, ముస్లిం మైనారిటీలకు చెందిన పేద, సన్న కారు రైతులకు ఎర్ర రోడ్డు పొలాలను ఇచ్చారని, ఆ భూము లలో మినుము తదితర పంటలు ఎర్ర రోడ్డు రైతులు తమ తమ పొలాలలో పండించారని, అయితే 10 సంవత్సరాల నుండి ఎర్ర రోడ్డు పొలాలలో రాపూరు మండల రెవెన్యూ వారు 144 సెక్షన్ విధించడం తో ఎర్ర రోడ్డు రైతులు జీవనోపాధిని కోల్పోయి ఇంకా పేదరికంలో జీవిస్తు న్నారని అధికారులకు ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినా ఎవ్వరూ పట్టించుకొనే వారే లేరని, ఎర్ర రోడ్డు పొలాల పై ఉన్న 144 సెక్షన్ తొలగించి పేద, సన్నకారు ఎర్ర రోడ్డు రైతులను ఆదుకోవాలని, రాపూరు మండలంలో బి.ఇ.డి, టిటిఎస్, ఇంజనీర్ కాలేజీ లు, ఆరోగ్యకర పరిశ్రమలు ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసి రాపూరు మండల అభివృద్ధికి సహకరించాలని రాపూరు టౌన్ లోని తుమ్మల దొడ్డి, లక్ష్మి పురం మేజర్ డ్రైనేజీ సమస్య లు పరిష్కరించి రాపూరు మండల అభివృద్ధికి సహకరించాలని రాపూరు మండల ప్రజల తరుపున తెలుపుతున్నామని అర్ష్ వెల్ఫేర్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ పఠాన్ నూరేనభి తెలిపారు.

## నారాయణ రాజకీయాలకు దూరం కాలేదు.. కేసులతో వేధిస్తున్నారు: టిడిపి

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** రాజకీయాల్లో నారాయణ ఉండకూడదని... ఆయన పై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టించి.. వేధిస్తున్నారని టిడిపి సిటీ ఇంచార్జీ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.. నారాయణ పని చేసే వ్యక్తి అని నగర ప్రజలకు తెలుసని.. ఆయన్ని కావాలనే వైసీపీ ఇబ్బంది పెడుతోందని కోటంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.. బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు కప్పిర శ్రీనివాసులు, వార్డు ఇంచార్జీ ఖాదర్ బాషా అధ్వర్యంలో సుమారు 100 మంది టిడిపిలో చేరగా.. వారిని సిటీ ఇంచార్జీ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ, నగర అధ్యక్షులు మామిడాల మధు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ.. అనిల్ అక్రమాలు, కుట్రల పై మండిపడ్డారు. నిద్ర లేచినప్పటి నుంచి మాజీ మంత్రి నారాయణ పై దొంగ కేసులు పెట్టించి.. ఆయన్ని ఇబ్బంది పెడుతు న్నారని ఆరోపించారు.. నారాయణ హార్డ్ వర్కర్ అని నగర ప్రజలకి తెలుసని ప్రజలకు దూరం చెయ్యాలని చూస్తున్నారని మండిపడ్డారు. సర్వేపల్లి కాలువను పూర్తి చెయ్యలేని దద్దమ్మ అనిల్ అంటూ కోటంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అనేక అభివృద్ధి పనులు చేస్తే వాటిని పూర్తి చెయ్యలేని చేతగాని ఎమ్మెల్యే అనిల్ అని ఆయన అన్నారు.. ఫ్లైఓవర్ పూర్తి చెయ్యలేక చేతులు ఎత్తేశాడని భగత్ సింగ్ కాలనీ వద్ద వాల్ కడతానని శంకుస్థాపన చేసి.. నిధులు విడుదల చేయించుకోలేక పోయాడని విమర్శించారు. ఇలాంటి పనికి మాలిని ఎమ్మెల్యే నగర ప్రజలకు అవసరమా అంటూ కోటంరెడ్డి ప్రశ్నించారు. సిటీలో వైసీపీ గెలుపు అసాధ్యం అని అనిల్ కి టికెట్ కూడా రాదని వచ్చినా డిపాజిట్ తెచ్చుకోవడం కూడా సాధ్యం కాదని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రేవతి, పిట్టి సత్య నాగేశ్వర్ రావ్, ప్రశాంత్, ఇక్బాల్, బాబు గౌడ్, కమ్మ కల్యాణి, నారా శ్రీనివాసులు, కేపీ చౌదరి,అల్లాబక్షు, కరిముళ్ళ,గోపి, పాల్గొన్నారు.

## నేడు అభయాంజనేయ స్వామి జయంతి

**విశాలాంధ్ర-రాపూరు:**రాపూరు మేజర్ పంచాయతీ లోని మద్దు లో మడుగు వద్ద వెలసిన

మహావిష్ణువు, అయ్యప్ప స్వాముల దేవాలయ ప్రాంగణంలో 30 అడుగుల అభయాంజ నేయ స్వామి జయంతి వేడుకలు ఈ నెల 14 వతేది ఆదివారం విగ్రహం దాత అంజనే య నాయుడు ఆధ్వర్యాన మహావిష్ణువు, అయ్యప్ప స్వామి సేవా సమాజ కమిటీ పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా విగ్రహం దాత రాత్రి ఆంజనేయ నాయుడు కుటుంబ సమేతంగా నిర్వహిస్తున్న అభయాంజనేయ స్వామి వేడుకలను అంగ రంగ వైభవంగా నిర్వహించ నున్నారు. ఈ నెల 10 తేది ఆదివారం ఉదయం 6గంటలకు అభిషేకాలు, విశేష పూజలు, సాయంత్రం 4 గంటలకు (30 అడుగుల ఎత్తువున్న) అభయాంజనేయ స్వామి విగ్రహానికి పాలతో, సుగంధ ద్రవ్యాలతో వివిధ రకాలైన పుష్పాలతో, అభిషేకాలు అత్యంత వైభవంగా పండితులు అర్చకులైన రాపూరు శివాలయం పూజారి కారంచెడు రామనాధేశ్వర శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు, పండితులు కూరపాటి హరికిషన్ శర్మ, రాపూరు శివాలయం పూజారి పండితులు రామనా ధేశ్వర శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాత్రి 7గంటలకు అన్నదానం నిర్వహిస్తారు. రాత్రి 8 గంటల నుండి చెక్క భజనలు, చిన్నా రుల చెక్కభజనలో, కులుకు భజనలు నిర్వహిస్తారు.

## మాలకొండను దర్శించుకున్న ఎస్పి

**విశాలాంధ్ర- వలేటివారిపాలెం:** మండలం లోని ప్రవిత్ర పుణ్యక్షేత్రం అయిన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంను శనివారం నెల్లూరు ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వర్ రెడ్డి కుటుంబ సమేతంగా మాలకొండకు చేరి స్వామిని దర్శించు కున్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.బి.శ్రీనివాసరావు, పోలీసు అధికారులు స్వాగతం పలుకగా వేదపండితులు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఆలయంలో జరిగే వివిధ కార్యక్రమాల గురించి , దేవస్థానం వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ అధికారి కె.బి.శ్రీనివాసరావు, కందుకూరు డీఎస్పీ రామచంద్ర,గుడ్లూరు సీఐ సుబ్బారావు, వలేటివారిపాలెం ఎస్.ఐ.బి.బి. మహేంద్ర నాయక్ , పోలీస్ సిబ్బంది, ఆలయసిబ్బంది శ్రీనువాసులు,ఇరుపని నారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ ప్రారంభం

**విశాలాంధ్ర-మర్రిపాడు:** మర్రిపాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరదలిసిన విద్యార్థులు ఈనెల 14వ తేదీలోపు అప్లికేషన్ తీసుకొని దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ బి హనుమంత రాజు యాదవ్ తెలిపారు. కాలేజీలో అందుబాటులో ఉండే గ్రూపులు ఎంపీసీ బైపిసి, సిఈసి ఇంగ్లీష్, తెలుగు మీడియం, ఒకేషనల్ కోర్సులో నర్సింగ్ గ్రూపు కూడా ఈ సంవత్సరం నుంచి ప్రారంభించనున్నారు. ఈ విద్యా సంవత్సరంలో నిర్వహించిన పరీక్షా ఫలితాలలో సీనియర్ ఇంటర్లో ఓ నందిని 1000 మార్కులకు 975 మార్కులు సాధించి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి స్థానాన్ని సాధించగా మొదటి సంవత్సరంలో పి ప్రవళిక 470 మార్కులకు 440 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించడం చాలా గర్వకారణమని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో కూడా విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించి మంచి మార్కులు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని జిల్లా పరిధిలో గల 10వ తరగతి పాసైన విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కాకర్లపాలెంలో కుటుంబ ఆరోగ్య సర్వే

**విశాలాంధ్ర- వలేటివారిపాలెం:** మండ లం లోని చుండి సచివాలయం పరిధిలోని కాకర్లపాలెం సిగ్మా రీసెర్చ్ కన్సల్టెన్సీ ఐఐపీఎస్ ఆఫీసర్ విక్టర్ బాబు ఆధ్వర్యంలో సామ్యూల్ రాజు, నరసింహ రాజు సారథ్యంలో పృధ్వీ రాజ్, కె. స్వామి తో కూడిన బృందం జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్దేశించిన కుటుంబాలను సర్వే చేసి ఆరోగ్య విషయాలను నమోదు చేస్తున్నా మని తెలిపారు. వివరాలను ఐఐపీఎస్ కు నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చుండి సర్పంచ్ ఇరుపని సతీష్,ఏఎన్ ఎం ప్రమీలా రాణి, ఆశా కార్యకర్త వరమ్మ పాల్గొన్నారు.

## బిజేపి నాయకులు సురేష్ పట్ల పోలీసుల తీరు దుర్మార్గం

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలకు కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేదా? మనం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామా? లేక నిరంకుశ వ్యవ స్థలో ఉన్నామా? అని టిడిపి నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వ రరెడ్డి అన్నారు. నెల్లూరు లోని జిల్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో టిడిపి నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ నిన్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కావలి పర్యటనకు వచ్చిన సందర్భంగా ,ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇవ్వడానికి ప్రయత్నించిన బిజేపి నాయకులు మొగరాల సురేష్ పట్ల పోలీసులు వ్యవహరిం చిన తీరు అత్యంత దుర్మార్గం అన్నారు. మోగరల సురేష్ ను పోలీసులు కింద పడేసి లాగడమే కాకుండా,చేతులు వంచి, అతని తలను రెండు కాళ్ళ మధ్య నొక్కి పెట్టగా,అతను ఊపిరాడక విలవిలలాడి పోయాడు.నేడు జగన్ మోహన్ రెడ్డి పాలనలో పోలీసులు వ్యవహరించినట్లు, నాడు బ్రిటిష్ వారి పాలనలో కూడా పోలీసులు వ్యవహరించలేదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసనలు తెలపడం ప్రతిపక్ష పార్టీలతో పాటు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని, అలాంటి హక్కులను పోలీసు కాలారాస్తున్నారన్నారు. కేంద్రంలో అధికారం లో ఉన్న పార్టీ నాయకులు పట్లే, పోలీసులు ఈవిధంగా వ్యవహరించారంటే ఈ రాష్ట్రంలో మిగిలిన పార్టీల పరిస్థితి ఏవిధంగా ఉందో కేంద్ర ప్రభుత్వం ఆలోచించాలన్నారు. గతంలో రాష్ట్రంలో ఎంతో మంది ముఖ్యమంత్రులు గా పనిచేశారని, వారందరూ రాష్ట్రంలో విస్తృ తంగా పర్యటనలు చేశారని జిల్లా పర్యటనలకు వచ్చినప్పుడు, ప్రజల నుండి, ప్రతిపక్ష పార్టీలు నుండి కూడా అర్జీలు స్వీకరించే వారని, కానీ గతంలో ఎన్నడూ లేని విధంగా జగన్ మోహన్ రెడ్డి పర్యటనల సందర్భంగా ప్రజల నుండి, ప్రతిపక్ష పార్టీల నుండి అర్జీలు స్వీకరించడం అటుంచి, ప్రతిపక్ష పార్టీల నాయకులను గృహ నిర్బంధం చేయడం, అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో పెట్టడం చేస్తున్నారున్నారు. ముఖ్య మంత్రి ప్రతిపక్ష పార్టీలను చూసి ఇంతగా ఎందుకు భయపడుతున్నారో అర్థంకావడం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బిజేపి నాయకులు మోగా రాల సురేష్ పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసు అధికారులు పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

**విశాలాంధ్ర-మర్రిపాడు:** మర్రిపాడు మండల పరిధి లోని చుంచులూ రు గ్రా మం లోని రామాలయంలో చింతంరెడ్డి సిద్దారెడ్డి జయ మ్మల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు, అభిషేకా లు, ఉత్సవ విగ్రహాలకు వా రిచే నూతనంగా తయారు చేయించబడ్డ వెండి కిరీటాలు, నామాలు, యజ్ఞోపవీతం, అమ్మవారికి మాంగల్యం సమర్పణ, అనంతరం సీతారాముల కళ్యాణ మహోత్సవం, సీతారాముల గ్రామో త్సవం తదితర కార్యక్రమాలు ఎంతో వైభవంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఎంతో వేడుకగా తిలకించి అన్న ప్రసాదాలు స్వీకరించారు.

# బ్రిజ్ భూషణ్‌సింగ్‌ను అరెస్ట్ చేయాలి

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** మహిళా రెజలర్స్ ను లైంగికంగా వేధించిన బ్రిజ్ భూషణ్ సింగ్ ను అరెస్ట్ చేయాలని సీపీఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో నెల్లూరు నగరం లో ఏ. సి. సుబ్బారెడ్డి స్టేడియంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. మహిళా రెజలర్స్‌ను లైంగికంగా వేధిం పులకు గురిచేసిన బిజెపి ఎంపి డబ్ల్యూఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు బ్రిజ్ భూషణ్ సింగ్ ను అరెస్ట్ చేసి, పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, దీంతో పాటు ఢిల్లీ లో మహిళా రెజలర్స్ చేస్తున్న ఉద్యమానికి మద్దతుగా కరపత్రాలు పంపిణీ చేసి, ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అరిగెల నాగేంద్ర సాయి, జిల్లా సమితి సభ్యులు వాటంబేటి నాగేంద్ర, ఆదినారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి షేక్. ముక్తియా ర్, సిపిఐ నగర నాయకులు కె. స్టాలిన్, ప్రత్యూష్, అజయ్ బాబు,బట్టా శ్రీనివాసులు, కేశవరావు, షేక్. మస్తాన్,కే.రమేష్, మురళి పాల్గొన్నారు.

## సంఘీభావ పాదయాత్ర ను విజవంతం చేయండి: టిడిపి

**విశాలాంధ్ర- వలేటివారిపాలెం:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్ర, సోమవారం నాటికి 100వ రోజుకు చేరుకుంటుందని ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో, సోమవారం(15-05-2023) సంఘీభావ పాదయాత్ర నిర్వహించ నున్నట్లు ఈ సంఘీభావ పాద యాత్ర ను విజయవంతం చేయాలని వలేటివారిపాలెం టిడిపి మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం (చిన్నా )శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం సాయంత్రం 3.30 గంటలకు కందుకూరు మండలం మోపాడు గ్రామంనుండి మొదలై కందు కూరు పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వరకు పాదయాత్ర కొనసాగు తుంద న్నారు. మండ లంలోని పార్టీ సీనియర్ నాయ కులు, అన్ని గ్రామ కమిటీ నాయ కులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, తెలుగు యువత టీఎస్ఎస్ఎఫ్, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

**విశాలాంధ్ర-మర్రిపాడు:** నారా లోకేష్ చేపట్టి న యువగళం పాద యాత్ర 100 రోజుల మైలురాయి చేరుకుంటున్న సంద ర్భం గా జాతీయ టిడిపినాయకుల పిలుపు మేరకు టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళీ కన్నబాబు ఆధ్వర్యంలో జరిగే సంఘీ భావం యాత్రను జయప్రదం చెయ్యాలని మర్రిపాడు మండల టిడిపి అధ్యక్షులు ఆరికట్ల జనార్దన్ నాయుడు శనివారం పిలుపునిచ్చారు. ఆత్మకూరు మండలం దేపూరు గ్రామం నుండి సంఘీభావ పాద యాత్ర మొదలై అశ్వినిపురం, నువ్వూరు పాడు గ్రామాల మీదుగా ఆత్మకూరు పట్టణంలోని బస్ స్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వరకు సంఘీభావ యాత్ర జరుగు తుందని, ఈ యాత్ర సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు యువగళం సంఘీభావ పాదయాత్ర మొదల వుతుందన్నారు. టిడిపి కుటుంబ సభ్యులు అందరు మధ్యా హ్నం 2.30 గంటలకు దేపూరు గ్రామం వద్దకు చేరు కోవాలన్నారు. ఈ పాదయాత్రలో మండలంలోని టిడిపి నాయకులు, కార్య కర్త లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్య కర్తలు, ఎన్టీఆర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సంఘీభావ పాద యాత్రని విజయవంతం చేయాలని కోరారు.

## బీజేపీ నేత సురేష్ పై పోలీసుల దాష్టీకాన్ని ఖండించిన టిడిపి

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** కావలి ఎమ్మెల్యే అవినీతి, అక్రమాలను సీఎం జగన్మోహ న్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నంలో భాగంగా నిరసన వ్యక్తం తెలుపుతున్న బీజేపీ నాయకులపై పోలీసులు మీరు వ్యవహరించిన తీరు దుర్మార్గ మని, మీరు ప్రజలకు రక్షణ కల్పించవలసిన మీరే ఈ విధంగా చేస్తే ఎలా? ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు నిరసన తెలిపే హక్కు లేదా అంటే ప్రజాస్వామ్యం ఆంధ్రప్రదేశ్లో ఉందా? లేదా చచ్చిపోయిందా?' అని .మీడియా సమావేశంలో ముదిరాజ్ సాధికారిక సమితి టిడిపి నాయకులు సురేంద్ర ప్రశ్నించారు. ఆయన మాట్లాడుతూ బీజేపీ నాయకుడు మొగరాల సురేష్ బీసీ నేత ముదిరాజ్ సంఘ గౌరవ అధ్యక్షుడిని ఎర్రటెండలో నడిరోడ్డుపై పడేసి కాళ్ల మధ్యలో తలపెట్టి పోలీసులు దుర్మార్గంగా నలిపేస్తారా? అతను ఏమైనా హింసలకు పాల్పడు తున్నారా? ఎందుకు అంత అత్యుత్సాహం మీకు అని ప్రశ్నించారు. ఏపీలో పోలీసుల అరాచకాలు మితిమీరిపోతు న్నాయ నేందుకు ఈ ఘటనే నిదర్శనం అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రతిపక్ష నాయకులపై ముఖ్యమంత్రి వైఖరి, ప్రభుత్వ తీరు ఎలా ఉందనేందుకు ఈ ఘటనే ఓ నిదర్శనం అన్నారు. దాడికి పాల్పడిన సదరు పోలీసు అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్పీకి, డీజీపీకి డిమాండ్ చేస్తున్నామన్నారు. తాము ఈ రోజు కూర్చొని ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. మొగరాల సురేష్ అండగా నిలుస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా సమావేశంలో ముదిరాజ్ సాధికారిక సమితి టిడిపి నాయకులు సురేంద్ర, వాసు పాల్గొన్నారు.

## బీజేపీ నేతలపై పోలీసుల దాష్టీకాన్ని ఖండించిన టిడిపి

**విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:** కావలి ఎమ్మెల్యే అవినీతి, అక్రమాలను సీఎం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేసిన బీజేపీ నాయకు లపై పోలీసులు వ్యవహరించిన తీరు దుర్మార్గమని, బీజేపీ నాయకుడిని ఎర్ర టెండలో నడి రోడ్డుపై పడేసి కాళ్ల మధ్యలో తలపెట్టి నలిపేస్తారా? ప్రజాస్వా మ్యంలో ప్రతిపక్షాలకు నిరసన తెలిపే హక్కు లేదా?అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ ప్రశ్నించారు. ఏపీలో పోలీసుల అరాచకాలు మితిమీరిపోతున్నాయనేందుకు ఈ ఘటనే నిదర్శనం అని వైసీపీ ప్రభుత్వంలో ప్రతిపక్ష నాయకులపై ముఖ్యమంత్రి వైఖరి, ప్రభుత్వ తీరు ఎలా ఉందనేందుకు ఈ ఘటనే ఓ నిదర్శనం అన్నారు. దాడికి పాల్పడిన పోలీసు అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## గ్రంథాలయాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

**విశాలాంధ్ర-రాపూరు:**జరుగుతున్న గ్రంథాలయాలు వేసవి విజ్ఞాన శిక్షణా కార్యక్రమంలో 5వ రోజు, 6వరోజు కార్యక్రమాలలో 5వ రోజు శుక్రవారం విద్యార్థులు గ్రంథాలయాలపై అవగాహ న పెంచుకోవాలని, రాపూరు గ్రంథాల య అధికారి జె.ధనమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ధనమ్మ మాట్లాడుతూ గ్రంథాలయాలు కూడా విద్యాలయ లాంటివని తెలిపారు. 6వ రోజు శనివారం విద్యార్థులకు కథలు, ఆటలు పోటీలు నిర్వహించారు. స్థానిక పట్టణానికి చెందిన జి.గిరీష్ కుమార్ అనే విద్యార్థి కొన్ని పుస్తకాలను గ్రంథాలయానికి అందించారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రతి ఒక్క విద్యార్థి సెలవుల్లో గ్రంథాలయాన్ని వినియోగించుకోవడం వల్ల ఎన్నెన్నో విషయాలను నేర్చు కోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకులు వేం కటేశ్వర్లు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## మా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లండి

### - మంత్రికి ఏపీజేఏసీ అమరావతి ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా శాఖ వినతి

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** జేసీ అమరావతి ఉద్యోగుల సమస్యలపై చేప ట్టిన ఉద్యమ కార్యాచ రణలో భాగంగా శనివారం ఏపీజేఏసీ అమరావతి నెల్లూరు జిల్లా శాఖ రాష్ట్ర కమిటీ ఆదేశాలు మేరకు నెల్లూరులోని వ్యవసా య శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి వినతి పత్రం అందించారు. ఉద్యమ కార్యాచరణలో ఈనెల 12వ తేదీ నుండి 18వ తేదీ వరకు ఉద్యోగుల ఆవేదనను ప్రజా ప్రతినిధులకు తెలు పడంలో ఎమ్మెల్యేలు ఎంపీలకు వినతి పత్రం అందజేసే కార్యక్రమం లో భాగంగా నెల్లూరు జిల్లాలో తొలుత కాకానికి ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను తమరైన ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేందుకు చొరవ చూపాలని అమరావతి జేసీ కార్యవర్గ సభ్యులు మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని కోరారు. జిల్లాలో అందుబాటులో ఉన్న మిగిలిన ఎమ్మెల్యేలకు గౌరవ పార్లమెంట్ సభ్యులకు ఈనెల 18వ తేదీలోగా అందరికీ ఏపీజేఏసీ అమరావతి వినతి పత్రాలు అందజేయనున్నట్లు అమరావతి కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ ఓవి ప్రసాద్, అసోసియేట్ చైర్మన్ ఈవీఎం శరత్ బాబు, కో చైర్మన్ మురళి కృష్ణ, వైస్ చైర్మన్ చైతన్య కిషోర్ ,చిన్నయ్య సహాయ కార్యదర్శి శ్రీకాంత్ ,ప్రచార కార్యదర్శి సురేష్ బాబు తదితరులు ఉన్నారు.

## బ్రహ్మోత్సవాలు విజయ వంతానికి సహకరించి అందరికి ధన్యవాదములు: ఏసి

**విశాలాంధ్ర-రాపూరు:** రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోనలో వెలసిన పెనుశిలలక్ష్మీ నరసింహ స్వామికి జరిగిన వార్షిక బ్రహోత్సవాలకు సహకరించి న అందరికి ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్య నిర్వహణ అధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బ్రహ్మో త్సవాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విజయవంతంగా నిర్వహిం చేందుకు మూడు పర్యాయాలు అన్ని శాఖల అధికారులతో సమీక్ష స మావేశం నిర్వహించి సహకరించిన చైర్మన్ ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ఎడ్యుకేషన్, తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయ కర్త, నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, రెవెన్యూ డివిజనల్ అధికారి నెల్లూరు, డిప్యూటీ సూపరింటెండెంటు ఆఫ్ పోలీస్ ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాపూరు వారికి, స్టేషన్ హౌస్ అధికారి, జిల్లా అటవీశాఖ అధికారి, నిరం తరాయంగా విద్యుత్తు అందించిన విద్యుత్ శాఖధికారులకు, మండల రెవెన్యూ . అధికారి, మండల అభివృద్ధి అధికారి, గోనుపల్లి సచివాలయం కార్యదర్శి

ఇతర సిబ్బందికి, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్, ఇతర మేనేజర్లుకి, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, శానిటే షన్ కు సహకరించిన వెంకటగి రి మున్సిపల్ కమిషనర్‌కి , ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులకు, ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు అధికారులకు, రోడ్లు భవనాలు అదికారులకు, ఇరిగేషన్ శాఖ, జిల్లా , మం డల వైద్యశాఖ అధికా రులకు, నిరంతర అన్నదానం, మజ్జిగ, మంచినీరు అందించిన దాతల కు దేవస్థానం కు విచ్చేసిన ఇతర అన్ని శాఖల అధికారులకు, దేవస్థానం ఉ భయకర్తలకు స్థానిక గోనుపల్లి గ్రామ సర్పంచ్‌కి , గ్రామ పెద్దలకు ఇతర మండల, జిల్లా ప్రజా ప్రతినిధులకు, దేవస్థానం ధర్మకర్త మండలి చైర్మన్ కి ఇతర ధర్మకర్త మండలి సభ్యులందరికీ పేరు, పేరునా ఆలయ సహాయ కమిష నర్, కార్యనిర్వహణ అధికారి కె.జనార్ధన రెడ్డి ధన్యవాదములు తెలిపారు.

## గడపగడపకు ఎంఆర్‌పిఎస్ కార్యక్రమం ప్రారంభం

- ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం
- ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గోవిందు రంగయ్య

**విశాలాంధ్ర- రాపూరు:** గడపగడపకు ఎంఆర్‌పిఎస్‌ను ప్రారంభించామని వెంకటగిరి నియోజకవర్గం ఎంఆర్‌పిఎస్ ఇంచార్జీ గోవింద రంగయ్యమాదిగ తెలిపారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ రాపూరు మేజర్ పంచాయతీలోని సైదాదు పల్లి లో గడపగడపకు ఎమ్మార్పీఎస్‌ను ప్రారంభించామని మాదిగల అస్తిత్వాన్ని ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని మండల పరిషత్ అధ్యక్షురాలు కుమ్మరి గుంట ప్రసన్న టాయి లెట్ రూమ్ కి తాళాలు వేయడం అంటే మన అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీయట మేనని బలమైన సామాజిక వర్గం మాదిగలం ఉన్న మనం లేమనే ప్రచారం కూడా జరుగుతోందని ఈ ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్క మాదిగ బిడ్డ పై ఉందని జాతిని మొత్తాన్ని ఏకం చేసి బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తామని భవిష్యత్తులో మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వని ఏ పార్టీ నైనా ఏ పార్టీకైనా తగిన గుణపాఠం చెప్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

మాదిగ మహిళ అయినందుకే టాయిలెట్ రూమ్ ఇంకా తాళాలు వేసి అవమానించారని దీని వెనుక మా సోదర కులస్తులే ప్రోత్సాహంతో నే ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని ఆరో పించారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు ఎద్దుల నాగయ్య అంకయ్య యువ నాయకులు శాసనం మనోహర్ అశోక్, ఎమ్మార్పీ ఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొ న్నారని గోవిందా రంగ య్య మాదిగ తెలిపారు.